# యోగము

తమిళ మూలం:
టి. జానకిరామన్

తెలుగు సేత:
'అవంతి'

ఒకరితో పంచుకొంటె తప్ప సుఖదుఃఖాలను అనుభవించడం కష్టం అంటారు. సుఖాన్ని ఒకరితో పంచుకొంటే ఆనందం తరిగిపోతుం దేమోనని భయపడడం లోకసహజం. అంతేకాదు. దుఃఖాన్ని ఇతరులకు పూర్తిగా పంచిపెట్ట టానికి కూడా అధికమైన ఔత్సుక్యం ప్రదర్శి స్తారు పలువురు. అలాంటప్పుడు ఆనందాన్ని పంచిపెట్టడంలో విశేషమైన శ్రద్ధ చూపడం, దుఃఖాన్ని చూచాయగానైనా ఒకరికి అంతు చిక్క నివ్వకపోవడం ఎంత గొప్ప సంస్కారం!

---

నేను క్యోటో రైలుస్టేషనులో దిగాను. ఒక టాక్సీ చేసుకొని 'కోక్కుసాయ్' హోటలుకు తీసికొని వెళ్లమని డ్రైవరుతో చెప్పాను. ఐదు నిమిషాల్లోనే హోటలు చేరుకొన్నాను. రిసెప్షను రూముకు వెళ్లి అక్కడమున్న వ్యక్తితో, "నేను ఇండియానుండి వస్తున్నా" నని చెప్పాను. అతడు, "ఆఁ అవును. మీరు టోకియోనుండి పంపిన ఉత్తరం చేరింది. మీ కొరకు గది సిద్ధంగా ఉన్నది. మూడవ అంతస్తులో ఉన్నది. ఈ నౌకరు మీకు గది చూపించగలడు. సామాను అక్కడికి చేరుస్తారు. ఇదిగో చూడండి, ఒక ముఖ్య విషయం. మిస్టర్ యోషికి ఇవాళ సాయంకాలం నాలుగు గంటలకు వచ్చి మిమ్మల్ని కలుసుకొంటానని వాగ్దానంచేసి ఉన్నారు గదూ" అని అడిగాడు.

"అవునండి."

"వారివద్దనుండి ఇప్పుడే సమాచారం అందింది. ఈ రోజు మిమ్మల్ని కలుసుకొనలేకపోతున్నందుకు క్షమించమని కోరారు. రేపు తప్పక కలుసుకుంటా మన్నారు. ఒకానొక ఆకస్మిక సంఘటన కారణంగా మీ కిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోతున్నానని చాల బాధపడుతున్నారు ఆయన."

"పరవాలేదు. రేపే రానివ్వండి. నాకూ సంతోషమే" అన్నాను.

"యోషికిగారు రేపు ఉదయం పది గంటలకు తమర్ని ఇక్కడ తప్పక కలుసుకుంటామని చెప్ప మన్నారు" అని రిసెప్షనిస్టు చాలా మర్యాదగా చెప్పాడు.

నేను మద్రాసునుండి జపానుకు బయలుదేరే ముందు నా మిత్రుడు గురుమూర్తి జపానులో తన మిత్రులైన కొందరి అడ్రసులు వ్రాసి ఇచ్చాడు. నా మిత్రుడే స్వయంగా వారికి నాగురించి ఉత్తరాలు వ్రాసి ఉన్నాడు. వారు టోక్యో, ఓసాకా, క్యోటో మొదలైన పట్టణాల్లోని ప్రసిద్ధవ్యక్తులు.

టోకియోనుండి క్యోటోకు బయలుదేరేముందు ఫలానా తారీఖున క్యోటో వస్తానని, 'కోక్కుసాయ్' హోటల్లో మకాం చేస్తున్నానని ముందుగానే యోషికికి ఉత్తరం వ్రాసివడేశాను. ఆయన ఆ ఉత్తరానికి బదులు వ్రాస్తూ, ఆ సాయంకాలం తప్పక హోటల్లో కలును కొనగలననిగూడా పేర్కొన్నారు

యోషికి ఇవాళ రావడం లేదని తెలిసిన తరవాత ఆలోచనలో పడ్డాను. ఆయనకు ఏమి అవాంతరం వచ్చి పడిందో! యోషికి ఎలెక్ట్రికల్‌సామగ్రి అమ్మే గొప్ప వ్యాపారి అనీ, ఇంగ్లీషు బాగా మాట్లాడగలరనీ నా మిత్రుడు ఇదివరకే చెప్పి ఉన్నాడు. మూడు సంవత్సరాం క్రితం భారతదేశం వచ్చిఉన్నారట. మద్రాసులో నా మిత్రునితో ఒక వారం రోజులు గడిపారట. గురు మూర్తి కూడా చెప్పాడు, "క్యోటో చేరగానే యోషికిని పరిచయం చేసుకో. నేనుకూడా నిన్నుగురించి వారికి వ్రాశాననుకో. ఊరంతా తిప్పి చూపిస్తారు. ఎలాంటి కష్టము ఉండదు" అని.

* * * *

యోషికి రేపు ఉదయం వస్తారు. ఇవాళ పొద్దెలా గడవాలి?

కాలం గడవడం కష్టం అనిపించలేదు. మూడో అంతస్తులో మకాం చేసేవారి సౌకర్యాలు చూచే నిమిత్తం ఇద్దరు, ముగ్గురు మహిళలు నియమించ బడి ఉన్నారు. గదికి వెళ్లి బట్టలు మార్చుకొన్నాను. మొహం కడుక్కొని మంచంమీద వాలాను. బడలిక తీర్చుకొనడానికి కళ్లు మూసుకున్నాను.

తలుపు తట్టిన చప్పుడైంది.

"ఎవరు?"

"లోనికి రావచ్చునా?" స్వరం తియ్యగా ఉంది.

"రావచ్చు."

యువతి తియ్యని చిరునవ్వు చిందించింది.

"తినడానికి ఏమి తెమ్మంటారు?"

"ఏమేమి దొరుకుతాయి?"

మంచం తలాపిన వేలాడుతున్న మెనూకార్డు తీసి చూపించింది. తీరా చూస్తే నా కిష్టమైంది ఒకటీ కనిపించలేదు. అదే ఆమెతో అన్నాను.

"ఓహో!"

"నేను కేవలం శాకాహారిని. పంది, కోడి, మేక, ఎద్దుల మాంసపదార్థాల వివరాలన్నీ ఉన్నాయి ఇందులో. నే నెలా తినగలను?"

"అయితే చేపలో?"

"చేప శాకాహారమా?"

"చేపకూడా మీకు పనికిరాదా?"

"ఊఁహుఁ!"

"ఆమ్లెట్ అయినా తీసుకోండి."

"అది గుడ్డుతో చేస్తారు గదా, అదీ పనికిరాదు."

"అయితే మీరు శుద్ధ శైవులన్నమాట. పూర్తిగా శాకాహారమేనా?"

"అవును."

"మీరు తినదగిన వస్తువులు ఇక్కడ ఏవీ దొరకవు."

"బిస్కట్లు, రస్కులు దొరకవా?"

"అవి ఉన్నాయి."

"అవే తీసుకురా. ఒక కాఫీ కూడా."

"అంతేనా?"

"ఆఁ అంతే."

"ఆకలి ఎలా తీరుతుంది?"

"మరో మార్గమేది మరి?"

"నాకు చాల విచారంగా ఉన్నది."

"విచారించ వద్దు. బిస్కట్, కాఫీ తీసుకొనిరా. చాలా ఆకలిగా ఉన్నది."

"ఇప్పుడే తెస్తా."

"కాఫీలోకి పాలు కావాలి. నల్లకాఫీ తాగలేను."

"పాలా?"

"అవును."

"మీరు పాలు పుచ్చుకుంటారా? మీరేమో శుద్ధ శాకాహారినన్నారు. పాలు. . . ."

"నా భోజనం గురించి నీవు చాలా కష్టపడుతున్నావు. కనీసం నీకోసమైనా పాలు తీసుకొంటాను."

"వద్దు, వద్దు. నా కొరకు పాలు తాగవద్దు. మీకు అయిష్టమైన పాలు. . ."

"పరవాలేదు. పాలు తీసుకొనిరా."

"తేనా?"

"తప్పకుండా."

ఇటువంటి సంభాషణ జవాబు వచ్చిన తరవాత పాతబడిపోయింది. హోటలులోగాని, రెస్టారెంటులో గాని ఎక్కడకు పోయినా ఇదే సంభాషణ. వాళ్లకు నచ్చ జెప్పడానికి ఎంతో కాలం నష్టమైపోయింది. వాళ్ళు గుడ్డు, చేపలు శాకాహారమని నాకు చెప్పజూస్తారు. పాలు మాంసాహారం కాదని నేను వాదిస్తాను.

మూడు గంటలైంది. నా మిత్రుడు రాలేకపోయిన సంగతి ఆ యువతితో చెప్పాను. నాకు సహాయపడ టానికి ఆ యువతి సిద్ధంగా ఉన్నది. ఒక గైడును పిలుచుకువస్తానని చెప్పింది. "అతనికి ఇంగ్లీషు వచ్చునా" అని అడిగాను.

"పని గడుపుకోవచ్చు. మీకేమంత కష్టం ఉండదు" అని చెప్పి సీతాకోకచిలుకలా నాట్యం చేస్తూ వెళ్లిపోయింది. కొంచెం సేపైన తరవాత ఒక వ్యక్తి వచ్చాడు. ఇద్దరం బయటికి నడిచాం.

రెండు మూడు నాటకమందిరాలు, థియేటర్లు, గేషానృత్యం చూసిన తరవాత రాత్రి పన్నెండు గంటలకు తిరిగివచ్చాం. ఆమె ఇంకా నాకొరకు నిరీక్షిస్తూ ఉంది.

"నా డ్యూటీ తొమ్మిది గంటలకే అయిపోయింది. మీదగ్గిర సెలవు తీసుకొనడానికని వేచి ఉన్నాను. రేపు పొద్దున్నే వస్తాను. పసిపిల్లవాడి మాదిరిగా నిశ్చింతగా నిద్రపొండి. తియ్యని నిద్ర కలుగుగాక" అని వెళ్ల పోయింది.

"నాకు అర్ధరాత్రి తరవాతనే నిద్ర పడుతుంది, సుమారు రెండుగంటలకు."

"సారీ."



"ఎందుకు?"

"కబుర్లు చెప్పడానికి ఎవరూ తోడు ఉండరు. బోరు కొడుతుంది. కావాలంటే రెండు మూడు ఇంగ్లీషు పుస్తకాలు తెచ్చి ఇస్తాను."

"సరే తెచ్చిపెట్టు."

రెండు పుస్తకాలు ఇచ్చి వెళ్ళిపోయింది. ఒకటి కథాసంగ్రహం. రెండవది లేఖామాల. జపానీ రచయితల కథలు ఇంగ్లీషు అనువాదంలో ఉన్నాయి. జపానీయుల ఆచారవ్యవహారాలను గురించి ఎవరో ఇంగ్లీషు రచయిత వ్రాసిన స్వతంత్ర రచనల సంపుటే లేఖామాల. రెండు పుస్తకాల్లోని కొన్ని అంశాలు చదివి పడుకొన్నాను.

ఉదయం ఎనిమిదింటికి లేచాను. ఆ జపాను యువతి స్నేహపూర్వకంగా "గుడ్‌మార్నింగ్" చెప్పింది.

నేను "ఓ హాయో కోసాయి మిస్" అని జపానీ భాషలో ప్రత్యభివాదం చేశాను.

ఆమె చాలా సంతోషపడింది. "మీకు జపానీభాష వచ్చునా?"

"అదేగా ఇప్పుడు మాట్లాడింది?"

"మా భాష మీకు ఎలా ఉంది?"

"చాలా మధురంగా ఉంది."

"చాలా ధన్యవాదాలు. జపాను భాషలోనే పూర్తిగా మాట్లాడగలరా?"

"ఎందుకు మాట్లాడలేను? గుడ్‌మార్నింగ్, గుడ్ ఈవినింగ్, గుడ్‌నైట్; గ్రుడ్లు తినను; ఆకుకూరలు, కాయగూరలు తింటాను — ఈ మాటలన్నీ నాకు బట్టీయే."

ఆమె కిలకిలా నవ్వింది. "అయితే తిండి సమస్య పరిష్కారమైనట్లేనని చెప్పండి. రాత్రి బాగా నిద్ర పట్టిందా?"

"ఓ! పసిపిల్లవాడి మాదిరిగా నిద్రపోయాను."

ఆమె మళ్ళీ నవ్వింది. ఈ విరిసిన నవ్వులు జపానులో సర్వత్ర ప్రత్యక్షమవుతాయి. చిర్రుబుర్రులు, కస్సుబుస్సులు ఎక్కడా కానరావు. అటువంటి ఆనంద స్వభావం గలవారితో మాట్లాడటానికి సంకోచం ఎందుకు? హోటలులో దిగినవాళ్ళతో కులాసాకబుర్లు చెప్పడంలో ఆమె సిద్ధహస్తురాలు. ఇంతలో ఫోను మోగింది. ఫోను ఎత్తాను. మా మిత్రుడు యోషికి వచ్చారని, గదికి పంపిస్తున్నానని మేనేజరు చెప్పాడు. చాలా సంతోషించి ఈ మంచివార్త ఆ పరిచారికకు తెలియబరిచాను.

"సంతోషం. ఈ రోజు గైడ్ అవసరంలేదన్న మాట."

"లేదు."

యోషికి లోపలికి వచ్చారు. "మీరేనా. . ."

"అవునండి" అని నా పేరు చెప్పాను.

"నేను నిన్న రాలేకపోయాను. అనుకోకుండా అత్యవసరమైన పని తగిలింది. మన్నించండి."

"పరవాలేదు."

"హోటలు గది, సౌకర్యాలు బాగున్నాయా?"

"చాలా హాయిగా ఉంది."

"నిన్న ఎలా గడిపారు?"

"గైడును తోడు చేసుకొని మూడు నాలుగు స్థలాలు చూసివచ్చాను." నేను చూసివచ్చిన స్థలాల పేర్లు చెప్పాను.

"సరే. నాకీరోజు వేరే ప్రోగ్రాం లేదు. ఈ దిన మంతా మీతో ఉండగలను. మీ రీ పట్టణంలో ఎన్ని దినాలు ఉంటారు?"

"మరి రెణ్ణాళ్ళు."

"ఈసారికి మటుకు మీతో పూర్తిగా రెండు రోజులు గడపలేను. సాధారణంగా నాకు తీరుబడి ఉంటుంది. కాని ఈ సమయంలో మాత్రం చాలా అత్యవసరమైన పనులు. . ."

"మీరేమీ మొహమాటపడకండి. పరవాలేదు యోషికిగారూ."

"ఈ దినమంతా మీతోనే గడుపుతాను. కాని రేపు మాత్రం. . ."

"ఎందుకండీ అంత బాధ పడతారు? రేపు ఎవరినైనా గైడును సాయంపిలిచికొంటాను. ఈ ఒక్క రోజైనా నాకోరకు వినియోగించడం తక్కువ ఉపకారం కాదు."

యోషికి సగటు జపానీయునికంటే కొంచెం పొడవు. ఐదున్నర అడుగులు. వణుకుపుట్టే చలినుండి రక్షించుకోడానికి ఉన్ని సూటు వేసుకొన్నారు. ఆ దుస్తులో ఆయన ఎంతో మనోహరంగా కనబడు తున్నారు. ఆయన నా ఎదురుగానే కూర్చున్నారు.

"మీరు జపాను వచ్చి ఎన్నాళ్ళయింది?"

"రెండు మాసాలైంది."

> చేసిన నేరానికి ప్రతిఫలంగా ఆత్మ వెళ్ళించే సుంకమే భయం.
>
> — స్మాపెల్

"ఈ దేశం మీకు నచ్చిందా?"

"ఈ దేశం నచ్చనంత అరసికులు ఎవరుంటారు?"

"ధన్యవాదాలు!" యోషికి తృప్తిగా నవ్వారు.

నేను మనస్సులోమాట చెప్పేశాను. "మీ ప్రజలు అందంగా, ఆరోగ్యంగా ఉంటారు. ఈ రెండు మాసాల్లోను నెరిసిన తల చూడలేదు. దుమదుమలాడే ముఖాలు నాకు కనబడలేదు. ఏ బస్‌స్టాండువద్ద కూడా ఒకటి రెండు నిమిషాలకంటే ఎక్కువ నిలబడవలసిన అవసరం రాలేదు. ఏ బస్సులో కూడా, 'చిల్లర లేకపోతే దిగిపొండి' అని చెప్పే కండక్టర్లను చూడ లేదు. ఇక్కడి కండక్టర్లు చిల్లర ఇవ్వడం మరిచిపోరు. ఎందుల్లోగాని, వీథుల్లోగాని బజార్లలోగాని జనం గోల చెయ్యనే చెయ్యరు. గట్టిగా మాట్లాడరు కూడాను. కాలేజి విద్యార్థులైనప్పటికీ, గుంపులు గుంపులుగా పోతున్నా అల్లరి చెయ్యరు. నిశ్శబ్దంగా నడిచి పోతూంటారు. ఆడపిల్లల్ని చూచి వేళాకోళాలు, వెకిలిచేష్టలు చెయ్యరు. ఇక్కడ నా వస్తువుల్లో ఏ ఒక్కటీ దొంగిలించబడలేదు. హిసియాపార్కులో ఒకనాడు ఎనిమిదివందల రూపాయల నోట్లుగల పర్సు మరిచిపోయాను. మధ్యాహ్నమప్పుడు వేలాదిమంది ఉద్యోగులు ఇండ్లనుండి తెచ్చుకొన్న టిఫిన్‌ఫలహారం చెయ్యడానికి అక్కడే గుమిగూడతారు. అర్ధగంట అక్కడే గడుపుతారు. సాయంకాలం పర్సు గుర్తుకురాగానే హడావిడిగా పార్కుకు పరిగెత్తాను. నేను కూర్చున్న బెంచిమీదనే నా పర్సు దొరికింది. మూడు నాలుగు గంటల తరవాత కూడా అంత పెద్ద మొత్తం ఉన్న పర్సు అక్కడే అలాగే సురక్షితంగా ఉంది. రైలు ప్రయాణం చేసేటప్పుడు కూడా ఎవ్వరూ గోల చెయ్యరు. తొక్కిసలాడుకోరు. . ."

"చాలు, చాలు. ఆపండి." యోషికి నవ్వు ఆపు కుంటూ నా వాక్ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. నేను చెప్పే తీరు ఆయనకు నవ్వు తెప్పించి ఉండవచ్చును.

"నేను చెప్పినదాంట్లో కొంచెంకూడా అతిశయోక్తి లేదు. అయినప్పుడు యథార్థాన్ని అంగీకరించడానికి సంకోచం ఎందుకు? నేను కళ్ళారా చూసిందే చెబుతున్నాను. మీ ప్రజల మర్యాద, మన్ననలు, పవిత్రత, కళాభిరుచి విస్మృతిగానివి. మీరు పనిచేసే విధానం శ్రేష్ఠమైనది. మీలో లేశమాత్రమైనా అలసత్వం లేదు. అసమర్థత అంతకుముందే లేదు. ఎల్లప్పుడూ కష్టపడి పనిచేస్తారు. అయినా సమధిక సముత్సాహం చూపిస్తారు. ఇదంతా ముఖస్తుతే అంటారా?"

"ధన్యవాదాలు!" సంకోచిస్తూనే తమ దేశపు ఔన్నత్యాన్ని స్వీకరించారు ఆయన. ఆ సంకోచం కూడా గౌరవప్రదంగా ఉన్నది. మనం ఒకటి రెండు తమిళపదాలు ఇంగ్లీషులో స్థానం పొందేసరికే ఎంతో గర్వపడిపోతాం. ఎంతో వికాసం పొందిన జపానీయుల అద్భుత కౌశలాన్ని చూచి ప్రపంచమంతా ప్రశంసిస్తున్నది. తమ కౌశలానికి జపానీయులు గర్వపడితే అది తప్పు అని ఎవరూ అనరు. యోషికి సిగ్గుతో కుంచించుకు పోతూంటే జపాను యావత్తూ ముకుళించుకున్నట్లుగా నాకు తోచింది.

* * *

మే మిద్దరం ఊరు చూడటానికి బయలుదేరాము. క్యోటోలోని నారా, బౌద్ధమందిరం శిష్టోమందిరం మొదలైన చూడదగిన స్థలాలన్నీ తిరిగాం. ఒక్కొక్క స్థలం చూడటం పూర్తికాగానే యోషికి నా అభిప్రాయం అడిగేవారు. ప్రతిసారి "చాలా బాగుంది", "అద్భుతం" అని నేనంటూంటే ఆయన లోలోపలే మురిసిపోయే వారు.

యోషికి మాటల్లో హాస్యరసం మిళితమై ఉండేది. శ్రోతలను నవ్వించి, ఆనందపరిచేవారు. హోటలు పరిచారికతో "లిసో. . .ఓ . . . ఓ. . ." అని ఏదో చెప్పేవారు. ఆమె కిలకిలా నవ్వేది. దుకాణాదారులు, స్నేహితులు, తదితర పరిచయస్థులందరితోను అదే విధంగా ఛలోక్తులతో సంభాషించేవారు. నా ఆత్రత గమనించి తర్జుమాచేసి చెప్పేవారు. వారి హాస్యం ఎకిలిగా ఉండేదిగాదు. చౌకబారు హాస్యం కాదు. చాలా ఉదాత్తమైన హాస్యం. పగలబడి నవ్వించే వెకిలినవ్వు కాదు. మృదువైన మందహాసం, లేక చిరునగవుతో మాత్రం నిల్చిపోయే రసవత్తరమైన హాస్యం అది.

యోషికి తన కారు తెచ్చారు. అందుచేత చూడ వలసినవన్నీ చకచకా చూసేశాం. మందిరాల్నిసందర్శించిన తరవాత ఫాక్టరీలు, పురాతన భవనాలు, నాటకశాలలు, పెద్దపెద్ద దుకాణాలు, మల్లయుద్ధం జరిగే స్థలం అన్నీచూశాం. మధ్య మధ్య ఫోనుచేసి ఇంటివారితోనో, తన షాపువాళ్ళతోనో ఏవో అవసరమైన విషయాలు మాట్లాడేవారు. ఆయన పెద్ద వ్యాపారస్థుడు. వాల

ఐటెక్స్
సౌందర్యదోహదములు



★ ఐటెక్స్ (కాటుక)
★ ఐటెక్స్ బింది
★ ఐటెక్స్ కుంకుమ పేస్టు

తయారుచేసినవారు :
అరవింద్ లేబరెటరీస్
పో. బా. 1415 మద్రాసు-17



**World Famous Imported Wrist Watches.**
No. 107, De-Lux Square, Rolled Gold, Gold Raised Figures, 17 Jewels Rs. 75.00
No. 103, Water-Proof, Rolled Gold, 17 Jewels. Rs. 75.00
No. 104, Water-Proof, Steel Back, 17 Jewels Rs. 78.00
No. 118, Water-Proof, Shock-Proof, Rolled Gold, Full Lever, 17 Jewels. Rs. 125.00
No. 119, Water-Proof, Shock-Proof, Full Steel, Full Lever, 17 Jewels. Rs. 130.00
Supply Through VPP. only.
Packing & Postage Rs. 3.00 Extra.
Please correspond in English only.
INDO TRADING CORPORATION.
289-91 NAGDEVI STREET, BOMBAY-3.

ప్రపంచప్రసిద్ధమైన దిగుమతిచేయబడిన చేతిగడియారములు



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన పిరునామాన్నూ, వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోనూ మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1—25 పైకముమాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపగలము. వివరములు మా ఫ్రూఫ్‌పైన పంపబడును. మేము పంపిన ఫోగిట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A.P.W.)**
**POST BOX NO. 86, JULLUNDUR CITY.**

పనులు ఉండి ఉండవచ్చు. నాకోసం తన అర్జంటు పనులన్నీ మానుకొని ఉండవచ్చు. ఫోను చెయ్యడానికి వెళ్లినపుడు ఐదు నిమిషాలు ఆలస్యమైతే చాలు నన్ను క్షమాపణ కోరుకునేవారు.

హోటలుకు తిరిగి వచ్చాం. రాత్రి తొమ్మిదిన్నర అయింది.

"మిమ్మల్ని చాలా కష్టపెట్టాను" అన్నారు యోషికి ఎంతో వినయంగా.

"కష్టం ఏమీలేదు. కొంచెం ఇలా కూర్చోండి." నా మనస్సు కృతజ్ఞతతో నిండిపోయింది.

"భారతదేశం తిరిగి వెళ్లాక గురుమూర్తి యోగ క్షేమాలు అడిగినట్లు చెప్పండి. నేను ఒక్క రోజు మాత్రమే మీకోసం వినియోగించగలిగినందుకు మన్నించగలరు. ఇక్కడ ఎన్నాళ్లుంటే అన్నాళ్లు మీతో ఉండాలని అనుకొన్నాను. ఏదో ఆటంకం వల్ల వీలుపడలేదు. మద్రాసు వెళ్లినప్పుడు గురుమూర్తి నా కెంత సహాయం చేశాడో ఇంకా నాకు బాగా గుర్తు. మద్రాసు పట్టణమేగాక చుట్టుపట్ల చూడదగిన కాంచీపురం, మహాబలిపురం మొదలైన స్థలాలకు కూడా నన్ను తీసుకొని వెళ్లాడు. . .ఓహో మీరు జపాను రచయితల కథలు చదువుతున్నారా?" మంచంమీదనున్న పుస్తకంచూచి అడిగారు.

"అవును. హెరోమి ఇచ్చింది."

"హెరోమి?"

"ఆమే. ఈ హోటల్లో మా సౌకర్యాలు చూసే ఆమె."

"ఓహో! ఆమేనా? మీరు కథలు చదివారా?"

"సగం చదివాను. మీ చిత్రకళమాదిరి, మధుర సంభాషణల మాదిరి ఈ కథలుకూడా ఎంతో అందంగా ఉన్నాయి. వెదురాకువలె ఎంతో సహజ సౌందర్యాన్ని కలిగి ఉంటాయి. నాకు బాగా నచ్చాయి."

యోషికి పుస్తకం తెరిచి చూశారు.

"మొదట పుస్తకాలు తెగ చదువుతూండేవాణ్ణి. ఇప్పుడు పనుల ఒత్తిడివల్ల తీరుబాటే లేదు. ఈ లేఖా మాల ఎలా ఉన్నది?"

"అదికూడా చదివాను. జపానువాళ్లకు అసలు కోపమే రాదనీ, వచ్చినా కేకలు, అరుపులు ఉండవనీ గొడవ చెయ్యరనీ చదివాను."

యోషికి నిండుగా నవ్వారు. "జపానువాళ్లు చాల సహనశీలురు. మీ దేశంలో యోగాభ్యాసం గురించి నేను చదివాను. యోగసాధన అంటే నాకు చాలా ఇష్టం. యోగమంటే సుఖంలోను, దుఃఖంలోను కూడా మనస్సును నిర్మలంగా, తట్టసంగా ఉంచాలనేగా! మనస్సును వికలం చేసుకోరాదు. నిరుత్సాహపడి నీరసపడడం మంచిది కాదు."

"అదెలా సంభవం? ఇంట్లో ఎవరైనా చచ్చిపోతే కూడా నవ్వుతారా?"

"ఏడిస్తే ప్రయోజనం?"

"అలాంటి స్థితిలో ఏడవకపోతే మనిషికి పిచ్చివడుతుంది."

"ఏడ్చే పిచ్చివాడికంటే నవ్వే పిచ్చివాడు చూపులకు అందంగా కనబడతాడా?" యోషికి నవ్వుతూనే అడిగారు.

హెరోమి వచ్చింది. "భోజనం ఏమి తెమ్మంటారు?"

అని అడిగింది.

నేను పాలు తెమ్మన్నాను. యోషికి బీరు తెమ్మన్నారు.

"ఇంకా ఏమైనా కావాలా?" హిరోమి అడిగింది.

ఇంతలోనే ఫోను మోగింది. ఆమె ఫోను అందుకొని "ఉన్నారు. . . . అఁ . . ఉన్నారు. . . ఆయన" అని యోషికివైపు తిరిగి, "ఫోను మీకొరకే" అంది.

"ఇంకా ఏమైనా?" అన్న ప్రశ్నకు "ఏమీ వద్దు" అని జవాబిచ్చాను.

హిరోమి వెళ్ళిపోయింది. యోషికి ఫోనులో మాట్లాడారు. తరవాత నావద్దకు వచ్చి కూర్చుని ఐదు సెకనులవరకు కళ్ళు మూసుకునే ఉన్నారు. టైం చూసుకున్నారు.

"ఏం? ఆలస్యమైందా?" అని అడిగాను.

"పదిగంటలైంది. ఇక వెళ్ళిపోవాలి."

"బీర్ తాగి వెళ్ళండి."

నెమ్మదిగా తాగవలసినవారు నిమిషంలోనే ముగించారు.

సీసాలో ఇంకా సగం ఉంది. "నీవు తాగుతావా?" అని హిరోమికి వేరొక గ్లాసు అందించారు. ఆమె సరేనన్నది. యోషికి ఐదు నిమిషాలు ఆమెతో జపానీ భాషలో మాట్లాడారు. హిరోమి మధ్యమధ్య "సౌతే సనే!" అంటూ ఉండేది. "ఓహో అదా సంగతి" అని దాని అర్థం అయిఉండవచ్చు.

హిరోమి బీరు తాగిన తరవాత యోషికి లేచి నిలబడ్డారు. వీడ్కోలుకై నాకు చెయ్యి అందించారు. ఆయన చేసిన ఉపకారానికి నేను కృతజ్ఞత వెల్లడించాను.

"గురుమూర్తితో చెప్పండి."

"భారతదేశం ఎప్పుడు వస్తారు?"

"రావాలి."

వెళ్ళేముందు యోషికి తన కోటుకున్న ముత్యం పొదిగిన బంగారుక్లిప్పు తీసి నా కోటుకు తగిలించారు. ఇప్పుడూ ఆయన నవ్వుతూనే ఉన్నారు.

"ఇదేమిటి? మీరు నా కింత సహాయం చేశారు. చాలదా?"

"ఉండనివ్వండి. నా జ్ఞాపకార్థం అనుకోండి" అని షేక్‌హాండు ఇచ్చి సెలవు తీసుకున్నారు. మళ్ళీ ఒక్క నిమిషం హిరోమితో మాట్లాడారు. ఇద్దరూ పరస్పరం వంగి ప్రణామాలు చేసుకొన్నారు. హిరోమి తలుపు తెరిచింది. ఆయనతోకూడా లిఫ్టు దిగి బయట ద్వారంవరకు వెళ్ళింది. ఆయన్ని సాగనంపి పైకివచ్చింది. వస్తూనే ఆమె చెప్పింది: "యోషికి రేపు మీతో ఉండలేకపోతున్నందుకు విచారం వ్యక్తపరిచారు. రేపు సెలవు తీసుకొని ఇంకా చూడతగిన, మీరు విడిచిపెట్టిన స్థలాలను చూపించమని నాతో చెప్పారు. తన నిస్సహాయతకు క్షమాపణలు కోరారు."

"నీవేమని సమాధానం చెప్పావు?"

"రేపు సెలవు పెట్టవలసిన అవసరమే లేదు. రేపు ఎలాగూ నాకు సెలవే. వారితో కలిసి వెళతాను— అన్నాను."

"మంచిదే."

* * * *

మరునాడు హిరోమితో కలిసి సిల్కు కార్ఖానాలు, షాపులు, వస్తుప్రదర్శనలు చూడటానికి వెళ్ళాను. ఆ రోజు మహోత్సాహంగా గడిచిపోయింది.

ఆ మరుసటిరోజు నేను టోకియోకు బయలుదేరాను. "మీకు వీడ్కోలివ్వడానికి నేనుకూడా స్టేషనుకు రానా?" అని హిరోమి అడిగింది.

"తప్పకుండా."

స్టేషనుకు వెళ్ళిన తరవాత జ్ఞాపకం వచ్చింది హిరోమి ఇచ్చిన రెండు పుస్తకాలు నా బాగులోనే ఉన్నాయని. వాటిని ఇస్తూండగా ఆమె నన్ను వారించింది. "మీకోసమే ఇచ్చాను. నా జ్ఞాపకార్థం పెట్టుకోండి."

"ధన్యవాదాలు. నిన్ను ఎన్నటికీ మరవను."

"ఒక మాట చెప్పనా? ఈ ప్రపంచంలో జరిగే సంఘటనలన్నీ యాదృచ్ఛికములేనని నా మిత్రుడు అంటూ ఉంటారు. వాటికి కార్యకారణసంబంధం ఉండదు అని అంటారు. ఆయన వేదాంతం నాకు సుతరామూ నచ్చేది కాదు. దాన్ని విశ్వసిస్తే భగవంతుని పైన్నే విశ్వాసం సడలుతుంది. కాని ఈ రెండు మూడు రోజుల్లో జరిగిన సంఘటనలు చూస్తే ఆ మిత్రుని వాక్యాలు నిజమని తోస్తున్నది."

"ఏ సంఘటనలు?"

"ఇదే మీరు ఇక్కడికి రావడం, నేను పుస్తకం ప్రెజంట్‌చెయ్యడం, యోషికి రావడం, ఆయన

> ఎవరికి అపకారం చేశారో వారిని ద్వేషించడం మానవస్వభావం.
>
> —టాసిటస్

వివశత. . . ."

"నా కేమీ బోధపడటంలేదు."

"యోషికి పాతకాలపు మనిషి. ఈ కాలానికి చెందిన వారైతే సాధారణ వ్యక్తిగానే మసిలేవారు. అలా అసాధారణమైన శుద్ధ జపానీయుడుగా వ్యవహరించి ఉండరు."

"అంటే?"

"మీరు ఈ ఊరు వచ్చిన రోజున సాయంకాలం నాలుగు గంటలకు మిమ్మలను కలుసుకుంటానని మాట ఇచ్చారా?"

"అవును. అయితే రానందుకు క్షమాపణ వేడుకుంటూ నాకు కబురు పంపారు."

"ఎలా రాగలరు పాపం! ఆ రోజున ఆయన దుకాణానికి నిప్పంటుకొన్నది. పూర్తిగా తగలబడి పోయి బూడిద అయింది."

"ఏమిటీ?! . . . . . ."

"కోబే (ఒక పేటపేరు)లో ఆయనకు ఎలెక్ట్రిక్ షాపు బ్రాంచి ఉన్నది. అక్కడే నిప్పంటుకొన్నది. మఫారు ఇరవై వేల డాలర్ల నష్టం సంభవించింది. ఆయన సోదరుడుకూడా మంటల్లో చిక్కుకున్నాడు. తీవ్రమైన గాయాలు అయినాయి. హాస్పిటల్లో చేర్చారు."

"అదా సంగతి. యోషికి నాతో ఏమీ చెప్పనే లేదు! నవ్వుతూ మాట్లాడారు. ఎంతో ఉల్లాసంగా ఉన్నట్లు కనిపించారు. దినమంతా నాతోనే గడిపారు. ఆయనకు అదెలా సంభవం అయింది?"

"మీరు చాలా దూరంనుండి వచ్చారు. దుఃఖ సమాచారాన్ని వినిపించి మీ మనస్సు కష్టపెట్టదలచుకోలేదు. ఆయన పూర్తిగా పాతకాలపు మనిషి. ఈ కాలం వారికి ఎవరికీ ఆయనవలె దుఃఖాన్ని మింగడం చేతకాదు. శోకభారాన్ని తేలికపరుచుకోడానికి కొంచెం సేపైనా కన్నీరు విడుస్తారు. సంతోషం వచ్చినపుడు ఆనందాన్ని ఆపుకోలేక ఉబ్బితబ్బిబ్బు కాకుండా, విరగబడి నవ్వకుండా ఉండలేరు. కాలమే మారింది."

"నీకా సంగతి ఎలా తెలిసింది?"

"ఆయనే చెప్పారు. నిన్న రాత్రి మీ వద్ద సెలవు పుచ్చుకొని బయటికి వచ్చినపుడు చెప్పారు. మీతో మాట్లాడుతున్నపుడు ఫోను వచ్చిందే, అది ఆయన భార్య చేసిందే. "మీ సోదరుని స్థితి చాలా ప్రమాదంగా ఉంది. ఇక రెండు మూడు గంటలే ఆయన మనకు అతిథి. స్పృహతప్పుతున్నది. వెంటనే రావలసింది అని ఆమె చెప్పింది. ఎంతో ఖర్చుపెట్టి గొప్ప డాక్టర్ని నియమించారు. అయినా సోదరుడు బ్రతికే ఆశలేదు."

"అయ్యో. . ." నాకు మాట రాలేదు.

"సోదరుడు స్పృహ తప్పినాడన్న కబురు వినగానే ఆయన ధైర్యం సడలింది. బరువైన హృదయంతో ఎంతో దుఃఖంతో, 'నేను నా సోదరుని కడసారి మాటలుకూడా వినలేను గాబోలు' అని ఎంతో వాపోయారు. గొంతు పెగలలేదు. మీకు ఈ వార్త చెప్పవద్దన్నారు. ఎంతో దూరంనుండి వచ్చిన ఒక మంచి మిత్రునితో తన దుఃఖాన్ని పంచుకోలేక పోయారు. అదే నా బాధ. మానవుడు మానవుడుగా ఉంటేనే శోభిస్తుంది." హిరోమి తన సజలనేత్రాల్ని దూరాన కొండగుట్టలపై నిలిపింది.

అగ్నిజ్వాలలకు ఆహుతి అవుతున్న ఒకానొక యువకుని దేహం నా కళ్ళఎదుట ప్రత్యక్షమైంది.

రైలు రావడానికి ఇంకా ఇరవై నిమిషాలు టైం ఉంది. నే నేమీ మాట్లాడలేదు. హిరోమి కూడా మౌనం తాల్చింది.

రైలు రాగానే ఎక్కి కూర్చున్నాను. రెండు నిమిషాలే ఆగింది. బండి కదలబోతూంటే హిరోమి గద్గదస్వరంతో "చివరికి మీ మనస్సును నేను కష్టపెట్టాను. ఏం చెయ్యను?" వేదనాభరితమైన, నిర్జీవమైన చిరునగవుతో నన్ను ఓదార్చజూసింది.

"నీవుకూడ జపానీ యువతివేగదూ" అన్నాను.

బండి వేగం అందుకొంది. ఇక నూరు మైళ్ళ తరవాతే ఆగుతుంది. గంటకు 140 మైళ్ళ వేగంతో బండి పరిగెడుతున్నది. ఈ హిక్కారీ ఎక్స్‌ప్రెస్ ప్రపంచంలోని రైళ్ళలో అధిక వేగానికి రికార్డు స్థాపించింది. ఇది గొప్ప అద్భుతం. ఇంత వేగంలో కూడా పెట్టె ఊగదు. పైన్ వృక్షాల పంక్తుల మధ్య స్వప్నంవలె ఈ బండి పరిగెడుతున్నది.

జపానీయుల అద్భుత కార్యకలాపాల్లో రైలుబండి ఒకటి. వారి అచంచలమైన చిరునవ్వు మాదిరి ఈ ఎక్స్‌ప్రెస్ కూడా బాణంవలె దూసుకు పోతున్నది, యోషికి చిరునవ్వులా! బండి మందస్వరం కూడా ఆ చిరునగవు స్పందించే ప్రతిధ్వనివలె వినబడుతున్నది.

ఇది జపానుదేశం కదా! ★